

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### డాటాను ఎలాంటి తప్పులేకుండా ఆన్‌లైన్లో

## నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్




డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డాటా ను ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. సోమవారం చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణపేటలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు.

### రైతుల పట్ల రాబందుల్లా

## మారిన కాంగ్రెస్ ప్రభుత్వం



సీసీఐ వద్ద పత్తిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

- సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా సీసీఐ అధికారులు
- రైతులు తెచ్చిన పత్తిని ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి
- లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరుపున రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం: మాజీ ఎమ్మెల్యే మర్రి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త:** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రాబందుల్లా మారి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలంలోని ఇంద్రకల్ గ్రామం నుండి నాగర్ కర్నూల్ వెళ్తున్న సమయంలో ఇంద్రకల్ గ్రామ శివారులో గల మణికంఠ జిన్నింగ్ మిల్ దగ్గర రైతులు మర్రి జనార్దన్ రెడ్డి కారు ఆపి వారు గత కొన్ని రోజులుగా పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన సీసీఐ అధికారులతో మాట్లాడి ఎలాంటి కొర్రీలు లేకుండా రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేసి వెంటనే అన్‌లోడ్ చేయాలని సీసీఐ అధికారులకు సూచించారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొర్రీలు పెట్టి పత్తి కొనుగోలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు న్యాయం జరిగే వరకు వారి తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు సందర్శించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి అన్నారు. ఒకవైపు రైతులు పండించిన పంటలను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ప్రభుత్వం విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు. గత 10 ఏళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### విద్యతోనే సర్వతో

## ముఖాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



కస్తూర్బా గాంధీ అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త:** విద్యార్థినీల విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడువంశీకృష్ణ అన్నారు. సోమవారం చారకొండ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అదనపు గదుల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగిపోవాలన్నా, సమాజ అభివృద్ధి చెందాలన్నా విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. దూర దృష్టితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ త్వరలోనే ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. విద్యాలయాల్లో, వసతి గృహాల్లో, గురుకులాల్లో, చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మెనూ చార్జీలను పెంచడమే నిదర్శనమనీ పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని, విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యాలయాలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. విద్యార్థినులు లంబాడీల వేషాధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, ఎమ్మార్వో సునీత, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు బలరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గుండె విజందర్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, డిఈఓ గోవిందరాజులు, ఎంఈఓ ఝాన్సీ రాణి, కేజీబీవీ ప్రిన్సిపల్ మంజుల, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, స్థానిక నేతలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



లంబాడీ వేషాధారణ విద్యార్థినులతో ఎమ్మెల్యే

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**గద్వాల, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

# నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతా

- 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు
- చెరువుల, కట్టల పేరుతో దోచుకున్నారు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి




చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 25 ప్రభాతవార్త :** నా పై ఎంతో నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాడు కేవలం 67 వేల కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉండిందని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన తర్వాత 7 లక్షల 20 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలు తీయించారని ఎమ్మెల్యే అన్నారు. నాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే పాలన కొనసాగించేవాడని, నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. రాష్ట్ర ఆదాయంలో అట్టి అప్పుకు వడ్డీ కడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ఆయన వివరిచారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెరువుల కట్టలు అంటూ దోచుకున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు .కోట్ల రూపాయలు ఖర్చు చేసి వనపర్తి పట్టణంలో నిర్మించిన మినీ ట్యాంక్ బండ్లు నిరుపేదలకు ఏ విధంగా ఉపయోగపడతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్, జెడ్ పి టి సి లు అందరూ కాంగ్రెస్ పార్టీ వారే ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చిన ప్రతి ఒక్కరిని మీరు గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. అమృత్ స్కీం ద్వారా వనపర్తి నియోజకవర్గంలో 73 కోట్ల రూపాయలతో తాగునీటి అదనపు నిర్మాణాలను చేపడుతున్నామని దాంతో భవిష్యత్తు 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య రాకుండా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 379 మంది కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు 3,79,43,964 కోట్ల రూపాయల విలువగల చెక్కులను, 229 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు 44,91,500 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు.

కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సింగిల్ డైరెక్టర్లు ,అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 25 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు ప్రజావాణిలో 80అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తులపై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి అయినందున పూర్తిచేసిన డేటాను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల ద్వారా మాప్ అఫ్ రౌండ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. రేపు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అన్ని జిపిలలో నేడు మంగళవారం ప్రజా విజయోత్సవాలు నిర్వహించి ఈజీఎస్ పనులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి ఈజీఎస్ పనులు ప్రారంభించాలని సూచించారు. ఇక ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం ఆమిస్తాపూర్ లో రైతు సదస్సు నిర్వహణ, 30 న భారీ సభ నిర్వహణ, ఈ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలచే 150కి పైబడి స్టాల్ లు ఏర్పాటు చేసి ఆధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలు ప్రదర్శనలు, లైవ్ డెమో లు నిర్వహిస్తారని అన్నారు. స్టాల్ ఇన్చార్జి డిఏఓ ఉంటారని డిఆర్ఓ సమన్వయ అధికారి గా వ్యవహరిస్తారని, అదనపు కలెక్టర్ లు పర్యవేక్షణా చేయనున్నట్లు తెలిపారుఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, జడ్పీ సీఈవో వెంకట రెడ్డి, డిఆర్డీఓ నర్సింహులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## డేటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలి

### జడ్చర్లలో తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**జడ్చర్ల, నవంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర ఇంటింటి సర్వేలో సేకరించిన సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలని కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రభుత్వ బిఆర్ఆర్ డిగ్రీ కళాశాలతో పాటు శ్లోకా పాఠశాలలో ఏర్పాటుచేసిన డాటా ఎంట్రీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివరాలు నమోదు చేసేటప్పుడు ఎన్ని మరేటరు పక్కనే ఉండాలని సూచించారు. తప్పుడు డాటా నమోదు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివరాల నమోదులో సాంకేతికంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు.



డాటా ఎంట్రీని పర్యవేక్షిస్తున్న కలెక్టర్

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమ స్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 07ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. 01 ఫిర్యాదు ఫ్యామిలీ గొడవలకు సం బంధించినవి, 02 ఫిర్యాదులు డబ్బులకు సంబంధించినవి కాగా, మిగితా04 ఫిర్యాదులు భూములకు సంబంధించి రావడం జరిగిం ది. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

## ఆన్లైన్‌లో సర్వే వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

**ధన్వాడ, నవంబరు 25 ప్రభాతవార్త:** ఆన్లైన్‌లో సర్వే వివరాలు నమోదులో తప్పిదాలు చేయొద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రజల సా మాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్‌లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ధన్వాడ మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం మండల మహిళా సమాఖ్య కార్యాలయంను కలెక్టర్ సోమవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్‌ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తుచతప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారంలేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదుసందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతిక పరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. అనంతరం కిష్టాపూర్ గోటూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం ఏ మేరకు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. సన్నారకం వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ 48 గంటల్లో ఇస్తుందని తెలిపారు. రైతులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. అనంతరం కలెక్టర్ ధన్వాడ లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండి పెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల తీరుపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీని టర్మినేట్ చేసి ఇతరులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ, డిఎం సివిల్ సప్లై అధికారి తాసిల్దార్, అధికారులు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఫిర్యాదుదారులకు ఒకే రకమైన సేవలు అందించాలి

### నవాబ్ పేట, హన్వాడ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, బ్యూరో నవంబరు 25 ప్రభాతవార్త:** ప్రజలతో ఫిర్యాదు దారులతో మర్యాదగా మెలగాలని, అందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం ఎస్పీడి జానకి, నవాబ్‌పేట, హన్వాడ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్స్ రికార్డ్‌లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొదటగా నవాబ్‌పేట పోలీసు స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులను ఎస్పీ కలిసి సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్సై సూచనలు జారీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని, విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు.

అనంతరం పోలీస్ స్టేషన్లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్‌ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సై గారికి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ, వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ పాల్గొన్నారు.




స్టేషన్లను తనిఖీ చేస్తున్న ఎస్పీ జానకి ఫిర్యాదులను పరిష్కరించాలి

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు**

**వనపర్తి ప్రతినిధి నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈజిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లాప్రజావాణిలో వచ్చే



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారని తెలిపారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

**ఉప్పునుంతల, నవంబర్ 25 ప్రభాతవార్త:** రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు వరి ధాన్యాన్ని నాణ్యమైన ప్రమాణలతో కూడిన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని జిల్లా సహకార అధికారి రఘునాథరావు సూచించారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల లో సింగల్ విండో వారి ఆధ్వర్యంలో చేపట్టిన కోనుగోలు కేంద్రాన్ని డిసిఓ రఘునాథ రావు పరిశీలించారు. రైతులు కేంద్రాల వద్దకు వరి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిసిఓ రఘునాథరావు

ధాన్యాన్ని తీసుకొచ్చిన వెంటనే నాణ్యత ప్రమాణాలతో కూడిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం చేసి వారికి రశీదులు అందజేయాలని కొనుగోలు కేంద్రాం ఇంఛార్జి శోభ కు సూచించారు. డిసిఓ రఘునాథరావుతో పాటు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి మంజుల, రైతులు ఉన్నారు.

## వల్లభాపుర క్షేత్రంలో కార్తీక వనభోజనాలు

**మక్తల్ టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:** పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ వల్లభాపురం క్షేత్రంలో ఆళ్లగడ్డ వేదవతి శ్రీనివాస్, ఆళ్లగడ్డ శ్రీరాములు సరస్వతి, ఆళ్లగడ్డ లక్ష్మి నారాయణ జయశ్రీ దంపతులచే పసుపుల నది ఒడ్డున ఉసిరి చెట్టు కింద సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు, కార్తీకమాసం రోజున వ్రతాలు, అన్నదానాలు చేయడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని, అందరూ సుభిక్షంగా ఉండాలని, మేలు చేరగాలని ఈ వ్రతం చేసినట్లు ఆ దంపతులు తెలియజేశారు, వచ్చిన భక్తులు కార్తిక మాసంలో నది స్నానం చేసి, కార్తీకదీపం నదిలో వదిలారు, వచ్చిన భక్తులందరూ వ్రతంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాలను చేశారు, ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఫ్యామిలీ, మక్తల్ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, మక్తల్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే నమోదును పరిశీలించిన ఎంపిడిఓ

**ఉప్పునుంతల, నవంబర్25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర సర్వే కంప్యూటర్ నమోదును సోమవారం ఎంపీడీఓ మోహన్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని నమోదును పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. కంప్యూటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ మోహ



కంప్యూటర్ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

న్‌లాల్‌తో పాటు ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, కంప్యూటర్ ఆపరేటర్లు శోభ, సాలార్ తదితరులు ఉన్నారు.

## నాసిరకంగా బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు: సిపిఐ

**అమరచింత నవంబరు 25 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలోని కొంకనివాని పల్లి గ్రామం వరకు బీటి రోడ్డు మరమ్మత్తు పనులను నాసిరకంగా చేస్తున్నారని కొంకనివానిపల్లి సిపిఐ గ్రామ నాయకులు ఆరోపించారు. సోమవారం బీటీ రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్న స్థలంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ సిపిఐ గ్రామ నాయకులు ఆటో అంజి, మాజీ వార్డుసభ్యులు ఆంజనేయులు మరమ్మత్తు పనులను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 9లక్షల రూపాయలతో చేప



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న దృశ్యం

ట్టే ఈ మరమ్మతు పనులు కాంట్రాక్టర్ పూర్తిగా నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు. మరమ్మత్తు చేసిన వెంటనే వాహనాలు వాటిపై తిరిగిన ఒక్కరోజుకే పూర్తిగా ధ్వంసం అయిందని ఆరోపించారు. కంకరరాళ్లు తేలిపోయాయని వెంటనే కాంట్రాక్టర్‌పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లి, వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు క్వింటాలుకు రూ.4వేలు ఇవ్వాలి

**అమరచింత నవంబరు 25 ప్రభాతవార్త :** చెరుకు రైతులకు గిట్టుబాటు ధర క్వింటాలుకు 4000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కృష్ణవేణి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చెరుకు రైతు సంఘం అధ్యక్షులు జిఎస్ గోపి, తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ, చెరుకు రైతులు పండించిన పంటకు కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యం గిట్టుబాటు ధర చెల్లించకపోవడం



ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ కి వినతి పత్రమిస్తున్న దృశ్యం

వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం రైతులకు క్వింటాలుకు 4000 తో పాటు 500 బోనాస్ ఇవ్వాలని వారు కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన చెరుకును ఫ్యాక్టరీ యాజమాన్యం విక్రయించిన 14 రోజులలో చెరుకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. చెరుకు రైతుల సమస్యల పరిష్కరించకుంటే తెలంగాణ రాష్ట్ర చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధమవుతామని వారు తెలిపారు.

## సాహితీ స్కూల్‌లో వైద్య శిబిరం

**శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్**

**భూత్పూర్, నవంబరు 25, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెఫ్ట్ స్కూల్‌లో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ గౌడ్ ప్రారంభించారు. ఫౌండేషన్ నిర్వ హకులు డాక్టర్ శేఖర్ ఇతర వైద్య బృందం పాఠశాల చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ




వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

సందర్భంగా చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరంలో రవి ఫౌండేషన్ నిర్వహకులు డాక్టర్ శేఖర్, డాక్టర్ మౌనిక, డాక్టర్ దివ్య ఇతర వైద్య బృందం చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించిన తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం) ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

**మొల్గర కొనుగోలు కేంద్రం పరిశీలించిన నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ సీతారామరావు**

**ఉప్పునుంతల, నవంబరు 25 ప్రభాతవార్త :** ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామ రావు అన్నారు. మండలంలోని మొల్గర లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉప్పునుంతల ( సింగల్ విండో) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు రశీదులు అందజేయడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2320 రూపాయలు ధాన్యం అమ్మిన 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని జెసి పేర్కొన్నారు. సన్నోడ్లకు బోనస్ కింద 500 రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎవరు అధైర్యపడవలసిన లేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకొని వెంటనే డబ్బు తీసుకోగలరని దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాల వద్దకు నాణ్యమైన వరి ధాన్యాన్ని



మొల్గర లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ సీతారామారావు

రైతులు తీసుకొని రావాలని జెసి రైతులకు సూచించారు. అదే విధంగా రైస్ మిల్లర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. మండలంలో సింగిల్ విండో, ఐకెపివారు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలోకి రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకొచ్చిన వెంటనే తూకాలు చేయాలని, తూకాలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో బోనస్ కలిపి 2820 రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని సూచించారు. జెసి సీతారామరావుతో పాటు అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిణి మాధవి, డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, స్థానిక తహసీల్దార్ ప్రమీల, డిసిఓ రఘునాథ రావు, ఉప తహసీల్దార్ కేశవ్, జిల్లా మేనేజర్ రాజేందర్, సూపరింటెండెంట్ మధు, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు, ఎంతో రమేష్, సంఘ డైరెక్టర్ కొత్త రవీందర్ రావు, ఎఇఓ లక్ష్మిరాఘవ సంధ్య, ఎన్ఫోర్స్మెంట్ డీటీ హేమ్లు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఆర్ఐ సుజాత, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంఛార్జి రజిత, రాములు, స్థానిక రైతులు నర్సింహారావు, నడింపల్లి శేఖర్ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో కనీస వసతులు కల్పించాలి

**ఆత్మకూరు నవంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసవసతులు కల్పించి కార్పొరేట్ ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులపై సర్వేన ప్రారంభించారు. సోమవారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు కలియ తిరుగుతూ వైద్యులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పివైఎల్ జిల్లా అధ్యక్షులు మురళి తదితరులు మాట్లాడుతూ ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిని గతంలోనే వైద్య విధాన పరిషత్తులు విలీనం చేసినప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ఘోరంగా విఫలమయ్యారని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. వైద్య విధానం పరిస్థితిలో కలిసిన వెంటనే ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి నూతన భవన నిర్మాణం చేపడుతామని గత శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటి వరకు కనీసం భూమి పూజకు కూడా నేర్చుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.



ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు

ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోనే ఉన్నటువంటి ఏకైక సివిల్ ఆసుపత్రిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు గతంలో పాలకులు హామీ ఇచ్చారని ఈ మేరకు ప్రస్తుత శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.



ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లుగా ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించి కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు కొనుక్కుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వీ108ఎ వైస్ గవర్నర్‌గా కలిమిచెర్ల రమేష్

**కల్వకుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ108ఎ 2025 సంవత్సరానికి వాసవిక్లబ్ కెసిజిఎఫ్ కల్వకుర్తి నుండి వైస్ గవర్నర్‌గా వాసవియన్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ కలిమిచర్ల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కర్నాటక రాష్ట్రంలో రాయిచూరు పట్టణంలో జరిగిన డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ సమావేశంలో 2025 వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ108ఎ వైస్ గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్ బాబు, అదనపు కోశాధికారి కల్వ హరికృష్ణ, వాసవి క్లబ్ కేసిజిఎఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిదిరె శ్రీనివాసులు కమిటీ సభ్యులు, వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదరె శ్రీ లక్ష్మి, కమిటీ సభ్యులు, క్లబ్ సభ్యులు శాలువా కప్పి అభినందనలు



కలిమిచెర్ల రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో జిల్లా పరిధిలో వాసవీక్లబ్ సేవలను సమాజంలోని అన్ని వర్గాలకు అందించేలా కృషి చేస్తానని కలిమిచెర్ల రమేష్ పేర్కొన్నారు. వైస్ గవర్నర్‌గా నియామకం కావడంపై వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు కలిమిచెర్ల రమేష్‌ను అభినందించారు.

## రైతులకు సన్న వడ్లకు రూ.500బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుంది

**జింకలపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐకేపీ అధికారులు కాంగ్రెస్ నాయకులు**

**ఇటిక్యాల, నవంబరు 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినహామీలో భాగంగా వరి పండించిన రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అదనంగా చెల్లిస్తుందని అలాగే రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని 17 తేమ ఉండేలా చూసుకుని రైతులు కేంద్రానికి తెచ్చుకోవాలని వాటికి మద్దతు ధర క్వింటాల్‌కు 2320 రూపాయలు చెల్లిస్తుందని ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్. అల్లంపూర్ యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా ఏపిఎం కురుమన్న, ఏఈఓ ప్రవళిక, సిసి బీచుపల్లి, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐకెపి అధికారులు

వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డిలతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన వరిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి 17 తేమ ఉండేలా చూసుకోవాలని వాటికి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని వాటితో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ కూడా అదనంగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ప్రైవేటు దళారులను నమ్మవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం !

**మక్తల్ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త:** కేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నది దీనిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి, వనయకుంట, తిరుమలాపూర్, చందాపూర్, ఖానాపూర్, జక్లేర్, పంచదేవ్ పాడు, పారేవుల తదితర గ్రామాలలో ఏఐపికేఎస్, టి యు సి ఐ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్రంలో మూడవసారి అధికారంలోకొచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకుపాల్పడుతున్నది. కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతున్నది. నరేంద్ర



మాట్లాడుతున్న ఏఐపికెఎస్ నాయకులు

మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం బరితెగించి జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంటులో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదు అని అన్నారు. రైతుల డిమాండ్ ప్రకారం సీటు ప్లస్ 50 పంటలు పెట్టుబడుల ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించడం లేదని అన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారి గా కోతలు విధించిందన్నారు నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ.2500 గ్యాస్ సబ్సిడీ తదితర పథకాలు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపికేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, నాయకులు గోపాల్, పంచాదేవ్ పాడు రాజు, వెంకటేష్ కానాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నాణ్యతలో రాజీ పడవద్దు : ప్రత్యేక అధికారి

**కృష్ణ, నవంబరు 25 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సి ను మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ గారు, మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించారు. మధ్యాహ్న భోజన బియ్యాన్ని భద్రపరచిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం వంటవారితో ఉపాధ్యాయులతో సమావేశమై మధ్యాహ్నభోజనం వండే విషయంలో పరిశుభ్రతలో, బియ్యం నాణ్యతలో, విద్యార్థులకు వడ్డించడంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం(హైజీన్‌గా) అందించడంలో అప్రమత్తంగా ఉండాలని ఇందుకు ప్రధానోపాధ్యాయులు వంటవారిని అప్రమత్తం చేయాలనీ, వారే తగుబాధ్యత వహించాల్సి వస్తుందని ఈసందర్భంగా ప్రత్యేక అధికారులు వంట కార్మికులకు సూచించారు. ఈ ప్రత్యేక



సరుకుల నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

అధికారుల స్పెషల్ డ్రైవ్ ద్వారా కృష్ణ మండలంలోని కృష్ణ, మారుతీనగర్, ఆలంపల్లి, కుసుమర్తి తదితర పాఠశాలలో పరిశీలించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కున్సీ ఉన్నతపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహులు గారు, ప్రైమరీ స్కూల్ బీసీ నల్లే శివరాజు, ఉపాధ్యాయులు రమేష్, నరేందర్, ఖాసిం అలీ, నరసింహులు, ఉష, భారతి, పద్మాలత, అనిత, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని రెండు సబ్ స్టేషన్ల పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**విద్యుత్ ఏఈ సూర్య నాయక్**

**వెల్దండ, నవంబరు 25 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కుప్పగండ్ల, రాచూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మంగళ వారం విద్యుత్ సరఫరాలను నిలిపి వేస్తున్నట్లు ఏఈ. సూర్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుం దని కావున రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని ఆయన కోరారు.

## అదృశ్యమైన మహిళ శవమై తేలింది

**భూత్పూర్, నవంబరు 25, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామానికిచెందిన గొల్లజవాది నారమ్మ(40)అనే మహిళ ఈనెల21న అదృశ్యమైందని, భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు రిజిష్టరైంది. మృతురాలి భర్త మారేపల్లి వెంకటయ్య సోమవారం తనభార్య అచూకి తెల్పాలని ఓమంత్రం వేసే వాళ్ల వద్ద వెళ్లి అడుగగా తనభార్య ఇంటి ముందర సంప్‌లో పడి మృతి చెందిందని చెప్పినట్లు మృతురాలి భర్త మారేపల్లి వెంక టయ్య తన కోడలికి ఫోన్ చేసినట్లు పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వారిచ్చిన సమాచారం మేరకు సంప్‌లో చూడగా అదృశ్యమైన నారమ్మ సంప్‌లో శవమై కన్పించినట్లు ఎస్సై తెలి పారు. కాగా, నారమ్మ మృతి పట్ల ఆమె భర్త వెంకటయ్యపై అనుమానం ఉందని మృతురాలి కుమారుడు భరత్, ఆమె బంధువులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం



మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, నవంబరు25 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కోనేటిపుష్పలత నర్సింహ్మను బీఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు వల్లూరువీరేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపాలిటికి అన్ని విధాల సహకరించి మున్సిపాలిటిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ప్రధానకార్యదర్శులు పురుషోత్తం, మల్లిఖార్జున్, నాయకులు శివ, శేఖర్, శంకర్, గౌస్ తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**మక్తల్, నవంబరు 25 ప్రభాతవార్త:** ఈ నెల 26 న ఉదయం గం.లకు 9మక్తల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనం వద్ద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డివి చారి తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనే వారికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు కంటిలో పం ఉన్న వారికి కందూరు రాం రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారికి ప్రత్యేకంగా ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరానికి హాజరయ్యేవారు తమ రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, మరియు ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతులు తమ వెంబడి తీసుకు రావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9703127138 లో సంప్రదించాలని కోరారు.

## ఓటరు జాబితా పై సమావేశం

**చిన్న చింతకుంట, నవంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సప్లమెంటరీ ఓటరు జాబితాపై మంగళ వారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ పార్టీలకు చెంది న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సప్లమెంటరీ ఓటర్ జాబితా పై సలహాలు, సూచనలను అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి అఖిలపక్ష నేతలు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, నవంబరు25 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్, పాలిటిక్నక్ కళాశాలను కల్వకుర్తి నియోజకవర్గానికి మంజూరు కావడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి ప్రాధాన్యతలో భాగంగా మన ప్రాంతం విద్యలో ముందుండాలని, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కళాశాలను మనకు దగ్గరలో ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గంలోని తలకొండ పల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామ సమీపంలో స్థలం కేటాయించి త్వరలో భూమి పూజ కార్యక్రమం చేపడుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రైస్ మిల్లును సందర్శించిన జాయింట్ కలెక్టర్


ఉప్పరిపల్లిలో బిఎంఆర్ ఇండస్ట్రీస్‌లో బైల్డ్ రైసును పరిశీలిస్తున్న జెసి సీతారామారావు

**ఉప్పునుంతల, నవంబరు 25 ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో బి.యం.ఆర్ ఇండస్ట్రీస్ బైల్డ్ రైస్ మిల్లును సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో పండించిన వరి ధాన్యాన్ని రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ఎలాంటి తరుగు ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, రైతులకు త్వరితగతిన బిల్లులు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జాయింట్ కలెక్టర్ సీతారామారావు నిలువద్ద ఉన్న రైతులకు సూచించారు. బిఎంఆర్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు వచ్చిన వరి ధాన్యాన్ని తరుగు లేకుండా రైతులను నుంచి కోనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు. ఇండస్ట్రీస్ నుంచి సకాలంలో బియ్యం ప్రభుత్వానికి, సివిల్ సప్లైకు సరఫరా చేయాలని సూచించారు. సోమవారం బైల్డ్ రైస్ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ సందర్శించి మిల్లర్ యజమానితో పాటు వరి ధాన్యం తీసుకోని వచ్చిన రైతులతో జాయింట్ కలెక్టర్ సీతారామారావు మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ సీతారామారావు తో పాటుసివిల్ సప్లై డిఎం రాజేందర్, ఎన్ఫోర్స్మెంట్ డీటీలు హేమ్లనాయక్, రాఘవేందర్, రాంచందర్, మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి, రైతులు ఉన్నారు.

## ఎస్సై దాడి పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు


ఎస్సైపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

**చిన్నచింతకుంట, నవంబరు25 ప్రభాతవార్త:** స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ ఆదివారం శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో పర్దిపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు చాకలి రాములుపై కారణంగా దాడి చేయడంపై సోమవారం బిజెపిజిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోజిల్లా ఎస్పీ జానకికి ఫిర్యాదు చేశారు. ఆదివారం రోజుశ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకునేందుకుగాను మా గ్రామానికి చెందిన గోపాల్‌తో కలిసి స్కూటీపై జాతరకి వెళ్లిరోడ్డు ప్రక్కన స్కూటీ నిలిపి స్వామివారి దర్శనానికి వెళ్ళాము. సుమారు మధ్యాహ్నం సమయంలో స్కూటీ వద్దకు రాగా ట్రాఫిక్ ఉండడంతో స్థానిక ఎస్సై అకారణంగా కంటిపై, కడుపుపై పిడిగుద్దులతో దాడి చేశాడు. స్కూటీ తీసుకెళ్తానని చెబుతున్నా కూడా లాటితో వీపుపై విచక్షణ రహితంగాదాడి చేశారని ఎంత వేడుకున్న వినిపించుకోలేదని బాధితుడు రాములు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసుకుని అక్కడి వైద్య సిబ్బంది సలహా మేరకు జిల్లా ఆస్పత్రికి వెళ్ళాము. నాకు గతంలో గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేసుకున్నాను. ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్ పేరిట ఎస్సైపై కేసును వాపస్ తీసుకోవాలని లేకుంటే రాంగ్ రూట్లో వచ్చావని నీపై కేసు పెడతానని మొబైల్ ఫోన్ ద్వారా బెదిరించారని ఫోన్ నెంబర్ ను కూడా ఫిర్యాదులు లో పేర్కొన్నామని బాధితుడు రాములు తెలిపారు. అకారణంగా దాడి చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు బిజెపి నేతలు తెలిపారు. వీరి వెంట బిజెపి నేతలు కురువ రమేష్, నరేష్ కుమార్ ,రుతుకుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యతోనే జీవితం సార్ధకత

**- పేదింటి గిరిజన బిడ్డలు ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయం**



**బాలానగర్, నవంబరు 25 ప్రభాతవార్త :** నేటియాంత్రిక జీవనంలో విద్యతోనే మానవ జీవన మనుగడ సాధ్యమవుతుందని, పేదింటి గిరిజన బిడ్డలు ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం నిజంగా అభినందనీయమని సింగరేణి సీఎండి బలరాం నాయక్ అభినందించారు. సోమవారం ఈ మేరకు బాలానగర్ మండలం తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని బాల్య నాయక్ తండాకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి బద్య కూతురు నేనావత్ సంగీత, కేశ్య నాయక్ తండాకు చెందిన కీర్తిశేషులు గోపాల్ బుజ్జి దంపతుల కూతురు శ్రీలత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి 25 వేల చొప్పున 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిండం గొప్ప విషయమని కొనియాడారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన శ్రీలత కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల బలరాం నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా తన తండ్రి స్వర్గీయ హ్యూన్యా నాయక్ పేరు మీదుగా హున్య నాయక్ ఫౌండేషన్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని బలరాం సోదరుడు జగన్ నాయక్ మీడియాకు తెలిపారు.

## విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

**- మైనార్టీ గురుకులాలను సందర్శించిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు**


మైనార్టీ గురుకులంలో తనిఖీ చేస్తున్న మైనారిటీ నాయకులు

**మహబూబ్‌నగర్, నవంబరు25 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలలను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదులను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే పలు పాఠశాలల్లో అన్నంలో పురుగులు వచ్చిన సంఘటనలు జరిగాయని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని వర్గాల విద్యార్థులకు విద్యతో పాటు అధునాతనమైన వసతులులభ్యమవుతాయని అన్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను కూడా పెంచడం జరిగింది అన్నారు. రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న విద్యా వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గురుకులాలను సందర్శించిన వారిలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ కోఆర్డినేటర్ షా ఫైసల్, చైర్మన్ ఫక్రుద్దీన్ ఖురేషి, పట్టణ అధ్యక్షులు గులాం అహ్మద్ జహీర్, నాయకులు షేక్ ఫక్రు, మహ్మద్ అక్బర్, మహ్మద్ బాసిత్, మొయిజ్, మహ్మద్ ఫహీం ఖుర్షిద్ అలీ, అబ్రార్ హుస్సేన్ ఉన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**అమరచింత నవంబరు25 ప్రభాతవార్త:** దేశంలో మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్న మహిళలకు రక్షణ కల్పించ దంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గద్వాల్ సాయి లీలఅన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డులో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మహిళలు వంటింటికే పరిమితం చేయాలని కుట్రతో మనుధర్మాన్ని అమలు చేస్తున్నారని ఆమె అన్నారు. మహిళలకు అనేక చట్టాలు ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల చట్టాలు చుట్టాలుగా మారాయని మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం డ్రగ్స్ మత్తు పానీయాలను పబ్బులను నియంత్రించి మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయంగా పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మహిళా ల ఆరోగ్యానికి విద్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 25శాతం నిధులు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వసంత ,ఆకాశ మార్తమ్మ ,స్నేహలత ,సాయమ్మ ,చిలకమ్మా,మానస ,రోజా ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజనాలు




కార్తీక వన భోజనాల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పలువురు నాయకులు

**కల్వకుర్తి, నవంబరు 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి సేవా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా పట్టణ సమీపంలోని జయప్రకాష్‌నగర్ లోని జూలూరి చంద్రమోళి తోటలో ఘనంగా కార్తీక మాసం వన భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామికి ఉసిరి చెట్టు కింద ప్రత్యేక ధీపారాధనతో పాటు పురోహితులు గోపాల్‌శర్మ వారి ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరీ మాతకు మహిళలచే ప్రత్యేక ధీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ కల్వ మనోహర్, శ్రీ సత్యసాయి ట్రస్టు చైర్మన్ గుబ్బ ఈశ్వరయ్య, వాసవి అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆవోప సంఘల నాయకులు శోభన్‌బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు,శేఖర్, ట్రస్ట్అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్, కోశాధికారి నారాయణ రాజు, జిల్లా ఆర్య వైశ్య సంఘం నాయకులు జగదీశ్వర్, రమేష్, పట్టణ ఆర్య వైశ్య సంఘం అనుబంధ సంఘాల నాయకులు ఆర్యవైశ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు అందరు కలిసి కార్తీక వన భోజనాలు చేశారు. ఆనంతరం ముఖ్య అతిథిలను ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

**నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీల పెంపు : వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్

**వనపర్తి ప్రతినిధి నవంబరు25 ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీలను 40 శాతం పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్ చార్జీలను 40శాతం ప్రభుత్వం పెంచిందన్నారు. కాబట్టి ఫుడ్ పాయిజన్ జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, వార్డెన్లపై ఉందన్నారు. ముడి సరుకులు నిల్వచేసే స్టోర్ రూములు పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రల శుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలతో మెనూ సిద్ధం చేయాలన్నారు. పప్పులు, ఇతర దినుసుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్వో ప్లాంట్ల పనితీరును పరిశీలించాలని, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడుసార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**● జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్**


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పి రాందాస్ తేజావత్

**వనపర్తి క్రైమ్ నవంబరు25 ప్రభాతవార్త:** ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పి రాందాస్ తేజావత్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఏఎస్పీ రాందాస్ తేజావత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను వినివాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్సై, సిఐ,లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యస్థితినిపరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-ఆర్డీవో శ్రీను నాయక్**


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనునాయక్

**కల్వకుర్తి, నవంబరు25 ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను, వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను నాయక్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. వసతి గృహ విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. వంటగదిని ఆహార తయారీ పదార్థాలను పరిశీలించి హాస్టల్ సిబ్బందికి తగు సూచనలను అందజేశారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందినిఆదేశించారు. హాస్టల్ సిబ్బంది వసతి గృహ నిర్వాహకులు హాస్టల్ విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాత్రివేళల్లో విద్యార్థులను బయటకు వెళ్లకుండా చూడాలని ఆయన సూచించారు. అనంతరం అనే విద్యార్థులతో మాట్లాడుతూ ప్రణాళిక క్రమశిక్షణతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.

# ధైర్యంగా షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వండి



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, నవంబరు25 ప్రభాతవార్త:** మహిళలకి, ఆడ పిల్లలకి ఏసమస్య ఉన్నా ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి షీ టీమ్ పోలీసులు బాలరాజు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట మండలంలోని షేర్నపల్లి గ్రామంలోని పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్‌టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చునని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. అలాగే ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమరవాణా చేసిఆర్గాన్స్ అమ్మడం,వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, చైల్డ్ మ్యారేజ్ ఎస్ చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఈ హెచ్ టియు పనిచేస్తుందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడంజరిగిందని ఒంటరిమహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలుభరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చుని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు చెన్నయ్య, భరోసా సెంటర్ టీమ్ ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ మౌలిక సదుపాయాలైన విద్యా, వైద్యం, ఉపాధి అందించాలి


రాజీవ్ చౌక్‌లో ధర్నా చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్ నవంబరు 25 ప్రభాతవార్త:** ఉచిత నాణ్యమైన విద్య వైద్యం ఉపాధి ఒక ఎకరం సాగునీటి భూమి నాలుగు గదుల ఇల్లు బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజలందరికీ అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధ ధర్నా కార్యక్రమంలో భాగంగా రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ..అంబేద్కర్ రాసినభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కులో భాగంగా ఉన్న ఉచిత నాణ్యమైన విద్య వైద్యం ఉపాధి ఒక ఎకరం సాగునీటి భూమి నాలుగు గదుల ఇల్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మూడున్నర కోట్ల బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజలందరికీ అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేవిధంగా గ్రామస్థాయి నుండి ఉద్యమం మొదలు పెడుతూ రాష్ట్రం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో దాదాపు 70 ప్రైవేట్ స్కూల్స్ అంటె 30 లోపే ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉన్నాయన్నారు. దీనికి కారణం 70సంవత్సరాల అగ్రకులాల పాలకులు కాదా..?వారు చేసిన నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. మూడున్నర కోట్ల పేద ప్రజలందరికీ మౌలిక సదుపాయాలైన విద్యా వైద్యం ఉపాధి లేకపోవడం వలన రాష్ట్రంలో కోట్లాదిమంది పేదలుగా నిర్మాణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలందరికీ ఆరు గ్యారెంటీలు వద్దు ప్రధానమైన ఈ ఐదు ప్రజా గ్యారంటీలను కల్పించాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆంజనేయులు కురుమయ్య, అశోక్, ఎల్ల స్వామి, నత్తి సుధాకర్, ఈశ్వర్, లక్ష్మణ్, తరుణ్, కిరణ్, వివిధ మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో పండ్లు పంపిణి

**మహబూబ్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం మైత్రీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న విద్యుత్ శాఖ లైన్‌మెన్ సత్యం సర్ తన కుమార్తె శ్రావణి జన్మదినం సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా దవాఖానాలు పండ్లు పంపిణీ చేశారు. శ్రావణి బర్త్ డే నవంబర్ 25 నేపథ్యంలో సోమవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది, వైద్య సేవలు పొందుతున్న వారికి ఆపిల్ పండ్లు , అరటిపండ్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణి విజయవంతంగా మెడిసిన్ ఎంబిబిఎస్ ఎండి పూర్తిచేసుకురావాలని ఆసుపత్రి సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై.సత్యం, రిటైర్డ్ ఆర్మీ శాంతయ్య, రమణ, గంగాధర్ పాల్గొన్నారు.

## కోడెదూడల బహిరంగ వేలం


కోడెదూడల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, నవంబరు 25 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు స్వామివారికి కానుకల రూపేనా కూడెదూడలను సమర్పించడం ఆనవాయితీ, ఇలా భక్తులు సమర్పించిన కోడెదూడలను సోమవారం ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించగా ఈ వేలం ద్వారా ఒక లక్ష 68 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు కమలాకర్ ,ఉంద్యాల శేఖర్, మాజీ దేవస్థాన చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బాలానగర్, నవంబరు 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం లోని ప్రసిద్ధి గాంచిన శ్రీహర హరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే తో పాటు మహబూబ్నగర్‌జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో రమేష్ నాయక్ ,యాదయ్య, సాయిచరణ్, మహేష్ యాదవ్, వొంగురాజు,ప్రశాంత్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పీఈటిలకు ఘన సన్మానం

**మక్తల్, నవంబరు 25 ప్రభాతవార్త:** అంతర్జాతీయ పీఈటిల దినోత్సవంను పురస్కరించుకొని విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పీఈటీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సత్యసాయి మందిరంలో తాసిల్దార్ సతీష్‌కుమార్ చేతులమీదుగా పిఈటిలు దామోదర్, రమేష్ కుమార్, భాగ్యలక్ష్మి, శ్రీలత, మంజుల, తిరుపతమ్మలను పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపికలను అందజేశారు.

## విద్యార్థులకు సకాలంలో ఉపకార వేతనాలు అందిస్తుంది

**నారాయణపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో ఉపకార వేతనాలు అందిస్తుందని నారాయణ పేట శిక్షణా కలెక్టర్ గరీమ నరులా అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(చిట్టెం నర్సి రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల)లో ఉపకార వేతనాల అవగాహన కార్యక్రమం నిర్వహించగా జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ తో పాటు డిఎస్సిడిఓ ఉమాపతి, జిల్లాఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి సుదర్శన్‌రావ్, కళాశాలల ప్రధా నాచార్యులు నారాయణగౌడ్,వివిధ కళాశాలల ప్రదానాచార్యులు, ఎస్సి అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్‌ఖలీద్ చంద్రయ్య,సైఫుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

### పేపర్ ప్లేట్స్ తయారీ పరిశ్రమ ప్రారంభోత్సవం



**గద్వాల నవంబరు25 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని రెండవ రైల్వే గేట్ జీజీజీ కాంప్లెక్స్ లో అశోక్ నూతన పేపర్ ప్లేట్స్ తయారీ మెషిన్ షాపు పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షాప్ యజమాని అశోక్ చైర్మన్ కేశవ్‌కీ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పేపర్ ప్లేట్స్ తయారీ చేయాలని, సరసమైన ధరకు విక్రయించాలని సూచించారు. మంచి పేరు, లాభాలు వచ్చి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్

**అయిజ నవంబరు25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో సోమవారం రైతు వేదిక దగ్గర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ప్రభుత్వం సన్నా వడ్లకు 500 రూపాయలు బోనస్ రైతులకు నేరుగా అకౌంట్లో జమ చేస్తుందని రైతులకు సూచించారు. ప్రతి రైతు వరి కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం అమ్ముకొని లబ్ధి పొందాలని రైతులను కోరారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

◆నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



శ్రీ కాకతీయ హోటల్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 25 ప్రభాతవార్త:** యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ కుమారుడు తరుణ్ కొల్లాపూర్ చౌరస్తా వద్ద ఎస్పీ కార్యాలయం సమీపంలో నూతనంగా చేపట్టినశ్రీ కాకతీయ హోటల్‌ను ఆయన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడి ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్‌గౌడ్, శ్రీకాకతీయ హోటల్ యజమాని తరుణ్‌లతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ రఘునందన్ శర్మ

**బిజినేపల్లి, నవంబర్25 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని ఎంఈఓ రఘునందన్‌శర్మ సూచించారు. సోమవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎంఈఓ రఘునందన్ శర్మ మాట్లాడుతూ యు డైస్, ఎఫ్ఆర్ఎస్, నాస్ ఎగ్జామ్, పిటిఎం, అప్పర్ విద్యార్థుల మార్కులు మొదలైన అంశాలపై సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకుబంగారు బాటలు వెయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, కంప్యూటర్ ఆపరేటర్,మురళి పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

◆ ట్రైని కలెక్టర్ గారిమా నరుల



**నారాయణపేట టౌన్, నవంబరు25 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ట్రైని కలెక్టర్ గారిమా నరుల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైని కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ట్రైని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ. రాంచందర్, కలెక్టరేట్ ఎఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల కళాశాలల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న అధికారులు

**తెలకపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:** విద్యార్థుల మనసు తెలుసుకొని బోధన చేయాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాకుండా గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగది స్టోర్ రూమ్ బియ్యం కూరగాయలు పండ్లు వాటిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పరిశుభ్రతలలో పౌష్టికాహారం విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ కేజీబీవీ ఎస్ఓ హసీనా బేగం, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

◆ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు



మాలల సంగ్రామ సభ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన శ్రీనివాసులు

**గద్వాల నవంబరు 25 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకువ్యతిరేకంగా మాలలు తలపెట్టిన సింహ గర్జనను డిసెంబర్ 1 న హైదరాబాదులో జరుగు మాలల మహాసంగ్రామ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.సోమవారం రోజు దళిత ఐక్యవేదిక కార్యాలయంలో మాలల మహాసంగ్రామ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాలలు అందరూ ఉద్యమించక తప్పదన్నారు.ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు.మాలలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు. ముందుతరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు.ఈ సింహగర్జనకు ప్రతి పల్లె నుంచి ఇంటికిఒకరు చొప్పున పాల్గొని సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేస్త్రి కృష్ణ, వేణుగోపాల్, హనుమంతు, గణేష్,నరసింహ, రంగనాథ్, బంగి కృష్ణ, శారద తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా యాదవ సదర్ ఉత్సవాలు

**నారాయణపేటటౌన్, నవంబరు 25 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం యాదవ సదరు ఉత్సవాలను ఆ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బరంబావి నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. యాదవ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరై దున్న రాజులైన ఉష్ణదున్న, గోల్ దున్న లకు పూజలు నిర్వహించి సదర్ ఉత్సవ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ దగ్గర సదర్ సమ్మేళన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆయా పార్టీల జిల్లా నాయకులు, జిల్లా అధికారులు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా,వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## గద్వాల జిల్లా కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం

**గద్వాల నవంబరు 25 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల కేంద్రం లోని రాయల్ లాడ్జి సమీపంలో జయ్ అంబే బ్యాంగిల్స్ హోల్ సేల్ స్టోర్ లో షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం జరుగడంతో భారీ ఆస్థి నష్టం జరిగింది.సుమారు 20 లక్షల విలువ చేసే బ్యాంగిల్స్ తో సహా మిగతా వస్తువులు కూడా అగ్నికి అహుతి అయినట్లు షాప్ యజమాని హరీష్ సోని తెలిపారు.అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న డిఎస్పీ సత్యనారాయణ వెంటనే స్పందించి ఫైర్, పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తేవడంతో చుట్టు, ముట్టు ఉన్న షాపుల యజమానులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి పోలీస్, ఫైర్, రెవిన్యూ అధికారులు సందర్శించారు. సి ఐ టంగుటూరు శ్రీనివాస్ సందర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఫైరింజన్ వెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా ఫైర్ ఇంజన్ లోని నీళ్ల అయిపోవడంతో ఫైర్ ఇంజన్ వెనుతిరిగింది. మున్సిపల్ చైర్మన్ కేశవ్ స్పందించి మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించారు. దీంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తేచ్చారు.



ఎగిసి పడుతున్న మంటలు, అర్పుతున్న ఫైర్ సిబ్బంది

# వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలి

■ వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలి

■ ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప



మాట్లాడుతున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు రాధమ్మ



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త:** వికలాంగుల పెన్షన్ 6000కు పెంచి వెంటనే అమలు చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ని మున్సిపల్ పార్కు దగ్గర సోమవారం ఎన్‌పిఆర్‌డి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు ఈ రాధమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశప్ప, జిల్లా కోశాధికారి బాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్4000లకు పెంచుతామని హామీ నిచ్చినరని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరో వైపు కమిషన్ల్ వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని అన్నారు. పెన్షన్ పెంపు కోసం 44లక్షల మంది ఆసరాలబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం24.85 లక్షల మందిఎదురుచూస్తున్నారని అన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతంచేయాలని డిమాండ్ చేశారు.నారాయణపేట జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పరిశ్రమలలో నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనిడిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్సును బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5శాతంనిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్ధరించాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామి పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో ప్రత్యేకంగా గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపు నిర్వహణలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో 3నెలలకు ఒక్కసారి జరగాల్సిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ వెంకటేష్, రవి,రాజు, నారాయణమ్మ, లక్ష్మి, వెంకటేష్, పి.శ్రీనివాసరెడ్డి, బసవరాజ్, బాల్ రాజ్,పెంటయ్య,రంగయ్య, మల్లేష్, మైబు,వెంకటేశ్వర రెడ్డి,బాబు,లింగమ్మ తో బాటు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు

**పెబ్బేరు నవంబరు 25 ప్రభాతవార్త:** సిఐటియు పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కరపత్రలను మున్సిపల్ హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులతో కలిసి పెబ్బేరు మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ అనేక త్యాగాలు రక్త తరుపునతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ పార్లమెంటులో ఇలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయి. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కారు. కాల్ శ్రామిక సంబంధాల కోడు చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నది.పని పరిస్థితుల కోడులతోపిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి చేస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి శ్రమతో పిడికి హద్దే లేకుండా చేసింది. సుమారు 47 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు ఈ వెల్ఫేర్ కోడులతో బానిసత్వంలోకి నెటబడ్డారు. మోటర్ వర్కర్స్‌కు తీవ్రంగా నష్టం కలిగిస్తున్న 2019 ఎంవి యాక్ట్‌ను సవరించాలి. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెటును సవరించాలి. నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు2022 రద్దు చేయాలి.73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. దేశవ్యాప్తంగా కనీస వేతనం 26,000. పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలి. కాంట్రాక్టు విధానం రద్దుచేసి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించే హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అనేక రకాల డిమాండ్ల సాధన కోసం 2024 నవంబర్ 26న నిరసనలకు కార్మిక సంఘాలు ఎస్ కేయంల అచలభారత పిలుపును తెలంగాణ రాష్ట్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజాసంఘాల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీలు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోమున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాములు,కృష్ణ,బాలయ్య,అయూబ్,ఆంజనేయులు,వెంకటేస్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా క్రీడోత్సవం

◆ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు వేదికైన జడ్చర్ల

◆ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, సాట్ చైర్మన్ శివసేనరెడ్డి



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, శివసేనారెడ్డి

**జడ్చర్ల, నవంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు జడ్చర్ల మినీ స్టేడియం వేదిక అయింది. జడ్చర్ల లోని బి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల వద్ద మినీ స్టేడియంలో సోమవారం 68వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఎస్‌జిఎఫ్‌యు19 ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిలుగా రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలోవిద్యార్థులు క్రీడలలో ముందంజలో రాణించాలని త్వరలోనే క్రీడా పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. జడ్చర్ల కేంద్రంలోనీ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం గ్రౌండ్‌కి రూ.9కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే అథ్లెటిక్స్ క్రీడలకు ఇండోర్ స్టేడియం కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో మినీ స్టేడియాన్ని క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనేటి పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజుగౌడ్, ఇంచార్జ్ డిఐఓ,ఎంఇఓ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.



## అమిస్తాపూర్‌లో సీఎం సభాస్థలిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి



సీఎం సభాస్థలిని పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే

**భూత్పూర్,నవంబరు 25,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 30న ప్రజా పాలన విజయోత్సవ సభకు విచ్చేయుచున్న నేపథ్యంలో సభ జరిగే భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ వద్ద నిర్వహించే సభాస్థలి ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ ముఖ్యకార్యదర్శి రఘునందన్ రావు పరిశీలించారు. రఘునందన్‌రావు వెంట జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో పాటుదేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ఇతర నాయకులు,జిల్లా అధి కారులు ఉన్నారు.సీఎం సభను విజయవంతంచేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని,సభకు వచ్చే జనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ వ్యవ సాయ ముఖ్యకార్యదర్శి రఘునందన్‌రావు అధికారులను ఆదేశించారు. కాగా, సీఎం విజయోత్సవ సభను సక్సెస్ చేసేందుకు మంత్రి జూపల్లి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డితో పాటు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యేజీఎంఆర్ ఇతర ఎమ్మెల్యేలు సభాస్థలి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# దేవతాద్రి కొండకు భక్తుల రాక

■ జాతర రహదారులు యాత్రికులతో రద్దీ



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

**చిన్న చింతకుంట, నవంబరు25 ప్రభాతవార్త:** దేవతాద్రి కొండపై కొలువుదీరిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన జాతర కొనసాగుతుంది.కార్తీక మాస చివరి సోమవారం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూ లైన్‌లో నిలుచుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రధాన ముఖద్వారం వద్ద కార్తిక దీపాలు వెలిగించి శ్రీనివాసుని స్మరించుకున్నారు. జాతర రహదారులు యాత్రి కులతో రద్దీ శ్రీకురుమూర్తి జాతరలో యాత్రి కులతో రద్దీగా మారింది.స్వామివారిని దర్శించుకున్న అనంతరం జాతర మైదానంలోని మిఠాయి, ఫ్యాన్సీ, మట్టి గాజులదుకాణాలలో యాత్రికుల కొనుగోళ్లతో సందడిగా మారాయి.చిన్నారులకు ఉల్లాసానిచ్చే రంగుల రాట్నాలు, జెయింట్ వీల్ వద్ద యువతియువకుల కోలాహలం కనిపించింది. శ్రీ కురుమూర్తి జాతరలో కాల్చిన మాంసం రుచిచూచేందుకు మాంసం ప్రియులతో మాంసం దుకాణాలు రద్దీగా మారాయి. కాల్చిన మాంసాన్ని రుచి చూడాలన్న తపనతో పట్టణవాసులు భారీగా తరలి వస్తారు .ఈ ఆదివారం పట్టణ ప్రాంతాల వాసులతో జాతరమైదానం కిక్కిరిసిపోయింది.



రాగి వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళ యాత్రికులు



మిఠాయి దుకాణం వద్ద యాత్రికులు

## చికిత్స పొందుతూ మహిళా మృతి

**తెలకపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం బల్మూరు మండల కేంద్రానికి చెందిన పుట్టమల్లమ్మ(26) గత కొంతకాలంగా మతిస్థిమితం లేకపోవడంతో తల్లి గారి గ్రామమైన తెలకపల్లి మండలంలోని రాకొండ గ్రామానికి నెల రోజుల క్రితం వచ్చి ఉంటున్నదని ఈనెల 23న రాత్రి అన్నంతిన్న తర్వాత వ్యవసాయ పొలానికి వెళ్లి క్రిమి సంహారకమందు సేవించి అపస్మారక స్థితికి పోగా గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. మృతురాలి తల్లి చాపల వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి మృతి

**బిజినేపల్లి నవంబరు 25 ప్రభాతవార్త:** శాయిన్‌పల్లి శివారులోని కేఎల్ఐ కాలువలో సోమవారం అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి శవమై తేలాడు.మృతుడి తల్లి పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూడుకుర్తి గ్రామానికి చెందిన చింతలపల్లి జగదీష్(41) బిజినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం తమ సొంతపంట పొలంలో మినుము పంటకు సాగునీరు అందించేందుకు వెళ్తున్నానంటూ తల్లికి చెప్పి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. సోమవారం శాయిన్ పల్లి శివారులో శవమై కనిపించడంతో గుర్తించినస్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతునికి భార్య కీర్తి కొడుకు, కూతురు ఉన్నారు.

## బతుకు దెరువు కోసం వెళ్లి వలస కూలి మృతి

**నారాయణపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :** బతుకుదెరువు కోసం వెళ్లి వలస కూలీ మృతి చెందిన సంఘటన సోమవారం హైదరాబాదులో చోటు చేసుకుంది. అందుకు సంబంధించి గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాథరి నర్సిములు (34) బతుకు దేరువు కోసం భార్య పిల్లలతో హైదరాబాదుకు గత కొన్నిరోజుల కిందట వలస వెళ్లాడు. సోమవారం రోజువారిగా పనికి వెళ్లాడు. అరంచ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే చనిపోయాడు.కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆకుటుంబంలో రోదనలు వెన్నంటాయి.మిత్రునికి భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఎలాంటి ఆధారం లేని నిరుపేద కుటుంబానికి ప్రభుత్వపరంగాఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి జోషి, కానుకుర్తి గ్రామ మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ తో బాటు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## నీట మునిగి వృద్ధుడు మృతి

**బిజినేపల్లి నవంబరు25 ప్రభాతవార్త:** గంగారం పరిధిలోని పెద్ద చెరువులో సోమవారం మహాదేవుని పేట గ్రామానికి చెందిన సత్తయ్య (59) శవమై కనిపించాడు. మృతుని కూతురు నీలమ్మ తెలిపిన వివరాల మేరకు గత మూడు రోజులుగా ఇంటి నుంచి తన తండ్రి సత్తయ్యకనిపించకుండా పోయినట్లు తెలిపింది.బంధువుల ఇళ్లతో పాటు చుట్టుపక్క గ్రామాల్లో వెతికిన ఎలాంటి సమాచారం లభించలేదని తెలిపింది. మూడేళ్లుగా తన తండ్రి మతిస్థిమితం సరిగా లేదని దీంతో ప్రమాదవశాత్తు తన తండ్రి మృతి చెంది ఉంటాడని సత్తయ్య కూతురు తెలిపింది.

## కరాటే పోటీలో పెబ్బేరు విద్యార్థుల ప్రతిభ

**పెబ్బేర్ నవంబరు25 ప్రభాతవార్త:** ఆదివారం జడ్చర్ల లో నిర్వహించిన 20వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్ లో పెబ్బేరుకు చెందిన సుమన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని గెలుపొందారు. వీరిలో స్పారింగ్ జూనియర్స్ బాలుర విభాగంలో తనుష్,దేవంశ్,జశ్విత్, ధనుష్,గౌతమ్,తస్విన్ గెలుపొందారు. బాలికల విభాగంలో సింధు,మేఘన,జోషిక,మెడల్స్ సాధించారని ఇందులో బ్లాక్ బెల్ట్ సీనియర్ విభాగంలో పవన్ నాయక్,సిల్వర్ మెడల్ సాధించగా గుర్రం జోషిక గోల్డ్ మెడల్స్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. వీరికి క్లబ్ ఫౌండర్ ఎండి అబ్దుల్, నబి, హరీష్ యాదవ్ ,ఎండి సాదిక్ ,గ్రాండ్ ఛాంపియన్షిప్ షీల్డ్‌ను అందజేసి అభినందించారని మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.